ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 2 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## దేశీయంగా నియామకాలు ప్రారంభించిన స్టార్‌లింక్

ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ త్వరలో దేశీయంగా కార్యకలా పాలు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందిన కంపెనీ, తాజాగా మొదటి దశ నియామ కాలను ప్రారంభించింది. ఇది దేశ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో కంపెనీ ప్రవేశానికి ఒక ప్రధాన అడుగు కానుంది. త్వరలో కమర్షియల్‌గా సేవలు ప్రారంభించేందుకు సిద్ధమవుతూ, బెంగళూరు కేంద్రంగా పనిచేయడానికి ఈ నియామకాలను చేపట్టింది. తొలుత తక్కువ లేటెన్సీ ఉన్న బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్టార్‌లింక్ భావిస్తోంది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# అభివృద్ధికి అవకాశమివ్వండి

- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం
- డిపాజిట్ పోగొట్టుకునైనా బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీజేపీ యత్నం
- కేసీఆర్-మోదీ ఓవైపు.. రాహుల్-రేవంత్ మరోవైపు
- జూబ్లీహిల్స్‌లో సమస్యలకు కారణం బీఆర్ఎస్సే
- మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు
- జూబ్లీహిల్స్‌కు కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారు?
- కాంగ్రెసకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి
- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు.. విగ్రహం
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి
- బోరబండ, ఎర్రగడ్డలో రోడ్‌షో.. కార్నర్ మీటింగ్



**హైదరాబాద్/ఎర్రగడ్డ**

బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీకి, రాష్ట్రంలో బీఆర్ఎసకు ఓట్లు వేయించడమే ఆ ఒప్పందమన్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ తమ డిపాజిట్ పోగొట్టుకొని బీఆర్ఎసను గెలిపించే ప్రయత్నం చేస్తోందన్నారు. మొదటి రోజు కేటీఆర్, రెండోరోజు కిషన్‌రెడ్డి మాట్లాడతారని, వీరిద్దరికీ ఫామ్‌హౌజ్‌లో కూర్చున్నాయన నీతులు చెబుతున్నారని తెలిపారు. వీరి కుమ్మక్కు రాజకీయాలపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి నగరంలోని బోరబండ, ఎర్రగడ్డలో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. బోరబండ చౌరస్తా, ఎర్రగడ్డలోని బీశంకలాల్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రస్తుత పోటీ మాగంటి సునీత, నవీన్‌యాదవ్‌ల మధ్య కాదని, కేసీఆర్, మోదీ ఒకవైపు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మరోవైపుగా జరుగుతున్న పోటీ అని తెలిపారు. "మూడుసార్లు బీఆర్ఎస్ - మిగతా2లో



# నక్సలిజం త్వరలోనే అంతం

- మావోయిస్టుల సిద్ధాంతంతో అధోగతే
- వారు లొంగిపోతుండటం శుభపరిణామం
- రాజ్యాంగాన్ని స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తుండటం హర్షణీయం
- ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనం ప్రారంభం



## ఇస్రో భారీ ప్రయోగం

- భారీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది
- 4,410 కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్-3 ఉపగ్రహం నేడు కక్ష్యలోకి..
- 'బాహుబలి' ద్వారా అమలుచేసిన అతిపెద్ద మిషన్లలో ఇది ఐదోవది కానుంది
- ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 మిషన్ ఇందులో ఒకటి.

## సాయుధ పోరాటం.. విఫల మార్గం

- పరిస్థితులు మారాయి.. ప్రధాన స్రవంతిలో కలవండి
- మావోయిస్టులకు మల్లోజుల వీడియో సందేశం

# ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా?

- సైనికుల వీరోచిత పోరాటాన్ని మరచిపోయారా?
- ప్రజలే అణుబాంబులుగా మారడం ఖాయం
- రేవంత్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల

**హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డి దేశాన్నే అవమానపరిచేలా మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్రంగా విమర్శించారు. 'ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికుల వీరోచిత పోరాటాన్ని మరచిపోయారా? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా? సైనికులను అవమానించడం ఎక్కడి సంస్కారం?' అని నిలదీశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ డైరెక్షన్‌లో సీఎం రేవంత్, రేవంతుద్దీన్‌గా మారిపోయారని మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై - మిగతా2లో





# కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. బీజేపీతో పేగు బంధం

- సెంటిమెంట్‌పై రేవంత్ మాటలు విడ్డూరం
- పథకాలు రద్దంటే.. ప్రజలే బుద్ధి చెబుతారు
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం
- ఆ పార్టీకి డిపాజిట్ గల్లంతుచేస్తే
- 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం: కేటీఆర్

# నిర్మాణ రంగంపై 'బిహారీ' దెబ్బ

- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సొంతూళ్లకు పయనం
- రాష్ట్రంలో 8%-%10 లక్షల మంది బిహారీ శ్రామికులు ఉంటారని అంచనా
- వలస ఓటర్ల కోసం ప్రయాణ ఏర్పాట్లు చేస్తున్న అక్కడి రాజకీయ పార్టీలు
- ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రైళ్లు, బస్సులు



**హైదరాబాద్**

బిహార్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర రాజధానిలో నిర్మాణ రంగ పనులు నెమ్మదిస్తున్నాయి. ఈ నెల 6, 11 తేదీల్లో రెండు దశల్లో బిహార్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అక్కడి రాజకీయ పార్టీలు వలస ఓటర్ల తరలింపుపై దృష్టి సారించాయి. వారిని సొంత ప్రాంతాలకు రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. పలు ప్రధాన పార్టీలు వలస ఓటర్లను రప్పించేందుకు రైలు, బస్ టికెట్లు, భోజన ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. వలస ఓటర్లకు సెలవు ఇవ్వాలిందిగా ఆయా వలస కార్మికులు పనిచేసే కర్మాగారాల యాజమాన్యాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీంతో సొంతూళ్ల పయనమైన వలసదారులతో రైళ్లు, ప్రత్యేక బస్సులు కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే గత నెలాఖరులో దీపావళి, ఛట్ పూజ కోసం సొంతూళ్లకు - మిగతా2లో

# రేపటి నుంచి ప్రైవేటు కాలేజీలు బంద్



- ఆదివారంలోగా ఫీజు బకాయిలు ఇవ్వకుంటే బంద్ తప్పదు
- తెలంగాణ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య హెచ్చరిక

**హైదరాబాద్**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం ఎటూ తేల్చకపోవటంతో తెలంగాణ ప్రైటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఎఫ్ఏటీహెచ్ఏ) ఆందోళనకు సిద్ధమైంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రైవేటు కళాశాలలను నిరవధికంగా బంద్ చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఫతి చైర్మన్ ఎం రమేశ్‌బాబు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం - మిగతా2లో

# 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా కొనసాగుతుంటే తెలంగాణలో రజకులు బీసీలా

పాలడుగుల సురేందర్

తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేయాలన్న ఐలోని అభిషేక్

దోబిలకు దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి గువ్వల అనీల్ రాజ్

**హన్మకొండ, నవంబర్ 01( ప్రభాత సూర్య):** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం ఒకే వృత్తి ఒకే రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ముఖ్యసలహాదారులు పాలడుగుల సురేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ హాజరై మాట్లాడుతూ 78 సం.ల స్వాతంత్ర్య భారత దేశంలో ఒకే వృత్తి చేసే దోబీలకు భిన్న రిజర్వేషన్ లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉందని కాబట్టి ఒకే రిజర్వేషన్ ను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దోబీల స్థితిగతులను గమనించి 56/1984 ఆర్డినెన్సును జారి చేసినప్పటికీ దురదృష్టవశాత్తు 11 రాష్ట్రాలు చేరకపోవడం నేడు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని రజకులపై సాంఘిక బహిష్కరణలు , హత్యాచారాలు , హత్యలు ,దూషణలు ఇలా సమాజంలో మానసికంగా ఆవేదన చెందుతున్నారని అంతేకాకుండా పుట్టుక నుంచి చావు వరకు శుభ అశుభ కార్యక్రమాలు ఇలా అనేక అంటరాని పనులు నేటికీ చేస్తున్న ఏకైక కులం రజకులు కాబట్టి మిగతా రాష్ట్రాలలాగే తెలుగు రాష్ట్రాల రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ముఖ్యమంత్రి ఏనుముల



రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు.ఈ కార్యక్రమంలో రచయిత చట్ల వెంకన్న, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనీల్ రాజ్, ఐనవోలు మండల అధ్యక్షులు చాగంటి హన్మయ్య,మాదరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి.

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సిపిఐ బృందం.

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 01( ప్రభాత సూర్య):** ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. 17 కు పైగా తేమ శాతం ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో జరుగుతున్న మోసాలను సిపిఐ నాయకులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్కో బస్తా 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా 41 కిలోలకు పైగా తూకం వేయడం పట్ల వారు ఆగ్రహించారు. తూకంలో రైతులను మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారిణి పావని వచ్చి తూకంలో తేడాలను సవరించాలని



ఆదేశించారు. జిల్లా అధికారుల ఆదేశాలు అందిన వెంటనే 20 లోపు తేమ ఉన్న ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. వరుసగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ధాన్యం మొలకెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 20 తేమ ఉన్న కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని



గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి,నల్లవెల్లి ముత్యాలు, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ,మంచాల జంగయ్య,పందుల యాదగిరి, పల్లె రాములు, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం..

యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యుల ఇంటింటి ప్రచారం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , వారి టీం సభ్యులు రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగసాయి తదితరులతో కలిసి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్మిక్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ దృష్టికోణం గురించి వివరించారు.ఈ ప్రచారంలో భాగంగా, మహిళల కోసం ఉచిత బస్ ప్రయాణం, పబ్లిక్ హెల్త్ సదుపాయాల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు, బీదలకు గృహ సదుపాయాలు వంటి ముఖ్య పథకాలను ప్రజలకు తెలియజేశారు.యలమంచి ఉదయ్ కిరణ్ , ఆయన బృందం ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజా సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల అంకితభావం, పారదర్శక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా హస్తం గుర్తు కి ఓటు వేయాలని ఇంటికి ఇంటికి ప్రచారం చేసారు. ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని మరోసారి వ్యక్తపరిచారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం



ప్రజల విశ్వాసం మరియు కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణకు ప్రతిబింబంగా నిలిచింది, తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ దిశగా ప్రజల మద్దతు మరింత బలపడింది అని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్

టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు

దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 1:** నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు.ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు.పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులనుఆకట్టుకుంటాయనీతెలిపారు కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుఫాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయా అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి




సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్.నవంబర్ 01. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో నేడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిర ఏర్పాటు పనులను శనివారం మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సీఐ మన్మధ కుమార్, ఎస్సై అజయ్ భార్గవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. నేడు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పురపాలక, మండల కేంద్ర పరిధి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.



## ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు..

రైతుల సహాయార్థం లక్షా పదహారు రూపాయల నిధుల సేకరణ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణం లో విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వాతావరణ లో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, డా. వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు కలిసి మహోన్నతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా 1,00,116 రూపాయలు సేకరించారు.నిధుల సేకరణ: త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు: ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి ఆయన ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ హితమైన వేడుక! ప్రస్తుతం అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్‌ను కోసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా.వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో శనివారం తో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ ముగిసింది. పది రోజుల ఈ ఉత్సవ్ లో దాదాపుగా 80 చేనేత హస్తకళా ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది.శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీమతి తనుశ్రీ తన ప్రదర్శనలో మహాకాళి కీర్తన, శివ కీర్తన, శ్రీ రామచంద్ర భజన ఎంతగానో అలరించాయి. మహారాష్ట్ర పూణే నుండి విచ్చేసిన ప్రముఖ కథక్ నాట్య గురువు శ్రీమతి నీలిమ దేష్పాండే శిష్య బృందం మహాశివశంభో, దక్షయజ్ఞ, శివ శివద్రుపద్, శివ తాండవ, సుందర్ గోపాలం, వంశీలీల, రుక్మిణీనాయక, నారాయణ్ స్తోత్ర అంశాలను సమృద్ధి, సృష్టి, తన్మయీ, రుద్రాణి, అనిత, మృణ్మయీ, గాయత్రీ, యోగేంద్ర లు ప్రదర్శించి మెప్పించారు.

## హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘం.. సినీ నటి రోహిణి....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘమని సిని నటి రోహిణి తెలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయం నిర్మాణం కోసం రూ 50,000 చెక్ తో పాటు విద్యార్థిని చదువు నిమిత్తం రూ 10 వేల రూపాయలు చెక్ లను నటి రోహిణి చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ హోప్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతి శనివారం వేలాది మందికి భోజనాలు అందచేయడం పట్ల చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యురాలు అపర్ణ తో బాక్సర్ గిరి, సుధాకర్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ కూల్చేసిన హైడ్రా.....

**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఐదు అంతస్తుల భారీ భవనాన్ని అధికారులు నేలమట్టం చేశారు.హెచ్ఎండీఏ కు చెందిన భూముల ఆక్రమణల పై హైడ్రా చర్యలు చేపట్టింది. మియాపూర్ సర్వేనెంబర్ 100లో



భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాల కూల్చివేత కార్యక్రమాన్ని హైడ్రా శనివారం కొనసాగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను విచారించిన హైడ్రా హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి ఈ భూములను ఆక్రమించినట్లుగా గుర్తించింది. సర్వే నెంబర్ ను మార్చి ఆక్రమిత భూముల్లో భారీగా భవనాలు, అపార్టమెంట్లను నిర్మించారని విచారణలో తేలింది.దీంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలను హైడ్రా చేపట్టింది. మియాపూర్, చందానగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, స్థలాలు, పార్కుల ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టిందని హైడ్రా అధికారులు వెల్లడించారు.

# తడసి మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్

**చౌటుప్పల్.నవంబర్ 01. ప్రభాత సూర్య:** చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ,ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు. శనివారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎండి జాంగిర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... మండలంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు. కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి రైతులు నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని



జాంగిర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, చింతల సుదర్శన్,బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి దేవేందర్ రెడ్డి, బోదాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్



**చౌటుప్పల్. నవంబర్ 01. ప్రభత సూర్య :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని సాన్ జాన్ పాఠశాలలో నేడు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నేడు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకుని వచ్చి వైద్యులను సంప్రదించాలని వారు తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు.

## హైడ్రా చొరవతో పార్కు స్థలానికి విముక్తి




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా చొరవతో పార్కు స్థలానికి హైడ్రా అధికారులు విముక్తి కలిగించారు. మణికొండ మున్సిపాలిటీలోని పార్కు ప్రభుత్వ స్థలాలను కబ్జా దారుల నుంచి కాపాడారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరకాలనీలోని 1600 గజాల పార్కు స్థలం, అలాగే తిరుమల హిల్స్ లో 6050 గజాల పార్కు స్థలం, వెస్టర్న్ ప్లాజాలో ఒకటిన్నర ఎకరం బోర్డులు పాతారు. హైడ్రా పని తీరును అభినందించారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

ఐసిడిఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఐసిడిఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ అన్నారు. మాదకద్రవ్యాల కారణంగా సమాజంలో నేరాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. శనివారం మైలార్ దేవ్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం - వాటి వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శేరిలింగంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ వివరించారు. ఈ అలవాట్లకు ఎవరు బానిస కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి పోలీసులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు జెడ్పి పాఠశాల విద్యార్థులు ఎంపిక

**చౌటుప్పల్. నవంబర్ 01. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల కేంద్రంలోని దండు మల్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ మంజుల తెలిపారు. నవంబర్ 3 నుండి 5 వరకు వికారాబాద్ జిల్లాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. అండర్-14 విభాగంలో యస్. హారిక, ఎం.తన్మయశ్రీ, ఏ. జశ్వంత్ అలాగే అండర్-17 విభాగంలో యు. శ్రీజ, బి.శ్రీదేవి,యు. మేఘన లు రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొన్న పోతున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన





విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మంజుల, పి.డి భావన, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# సరస్వతి విద్యాలయం ఏర్పాటుకు భూమి విరాళం

:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 1 :** హత్నూర మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు రఘు వీరారెడ్డి తన పట్టా భూమిని శని వారం శ్రీ సరస్వతి (విద్యా పీఠం ట్రస్టుకి రెండు ఎకరాల ఏడు గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి విద్యాలయానికి తన పట్టా భూమి విరాళం గా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ భూమి విలువ సుమారు 5 కోట్లు ఉంటుందని అన్నారు. విద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా పీఠం రాష్ట్ర సంఘటన



కార్యదర్శి పతక మురి శ్రీనివాసులు,రాష్ట్ర కార్యదర్శి వెంకట లక్ష్మీ,ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్య వాహక కొప్పుల రవి,బీజేపీ జిల్లా నాయకులు బిట్ల మహేష్,కుమ్మరి రాజేష్,వరుణ్, శ్రీకాంత్,శ్రీశైలం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మైలార్ దేవ్ పల్లి డివిజన్ మైలార్ దేవ్ పల్లి ప్రజాభవన్ ప్రాంతంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆయన మున్సిపల్, జలమండలి అధికారులు, బస్తీవాసులతో కలిసి పర్యవేక్షించారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కూడా పనులను ప్రారంభించి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. శాశ్వత సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా



సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి, అనిల్ గుప్తా, జంగా రెడ్డి, సతీష్ రెడ్డి, సాయి హర్ష, బల్ల శివ, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలరెడ్డి శ్రీను, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్య కు పరిష్కారం

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**

**హైదరాబాద్ :** బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు.శనివారం హిమాయత్ నగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈదబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయన్నారు.అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుందన్నారు. పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్చందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు.రాహుల్ గాంధీ గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు.బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఐకాన్ హాస్పటల్లో యూరాలజీ మెగా హెల్త్ క్యాంప్

ఐకాన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఎండి ప్రదీప్ కుమార్




**నల్గొండ నవంబర్ 1 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వెనకాల, శ్రీకృష్ణ టెంపుల్ ప్రక్కన ఆర్టీసీ కాలనీ ప్రారంభ తేదీ నవంబర్ 1 /11/2025 నుంచి 30/11/2025 వరకు యూరాలజీ మెగా హెల్త్ క్యాంపు కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ షేక్ పర్యవేక్షణలో ఓపి సేవలు ఉచితంగా చూడబడును పట్టణంలో ఐకాన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెదడు, వెన్నెముక మరియు కిడ్నీ వైద్య నిపుణులు అనుభవం కలిగిన డాక్టర్లచే ఐకాన్ హాస్పిటల్ లో ఈ యొక్క సేవలు చూడబడునని. ఈ సేవలే కాకుండా కిడ్నీలో రాళ్లు,, ప్రోస్టేట్ మరియు మూత్ర సంబంధిత అన్ని ఆపరేషన్లు ఉచితంగా చూడబడునని తెలిపారు. సిటీ స్కాన్ అంచనా విలువ 6,000 రూపాయల నుంచి కేవలం 1500 రూపాయలు మాత్రమే తీసుకోబడునని, సి.బి.పి అంచనా విలువ 1200 రూపాయల నుంచి డిస్కౌంట్ ?100 రూపాయలు అమ్మాయిలు మాత్రమే అల్ట్రాసౌండ్ పరీక్షల విలువ 1500 రూపాలు ఉండగా కేవలం 400 రూపాయలు మాత్రమే తీసుకోబడును అని, ప్రోస్ట్రేట్ పరీక్ష అంచనా విలువ 1500 ఉండగా కేవలం 500 మాత్రమే తీసుకోబడునని ఈ యొక్క సద్వినియోగం గ్రామీణ,, పట్టణ,, ప్రజలు ఉచిత ఓపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో మూత్ర సమస్యలపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు



**చౌటుప్పల్. నవంబర్ 01. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పాటిమిది ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీల ఆధ్వర్యంలో గోపాష్టమి కార్యక్రమంను నిర్వహించారు.ఈ నేపథ్యంలో కార్యకర్తలు కలిసి గోవదను అరికట్టడానికి, గోవులను రక్షించడానికి ప్రతిన భూని గోమాత పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ ఐలేని మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు గోవులను పూజించి వాటి రక్షణకు ప్రతిన పూనుతారని తెలిపారు. 1966లో గోపాష్టమి రోజున ఢిల్లీలో జరిగిన ఒక సంఘటన స్మరించుకుంటుందని, ఆరోజున గోరక్షణ కోసం ప్రాణాలర్పించిన సాధువులు భక్తులకు నివాళులర్పిస్తారన్నారు. ప్రతి ఒక్కరు గోరక్షణ కోసం పాటుపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహయా కార్యదర్శి గరిశే శేఖర్, బజరంగ్దళ్ జిల్లా కో కన్వినర్ గోగు రవి,గోపనబోయిన నరేష్,వివేక్,నరేష్, బాలు, చింతల హేమంత్, అజయ్ సాయి సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ లో పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్లో హ్యాపీ హాలోవిన్ కార్యక్రమం-

ప్రిన్సిపాల్ ఉరీనా సుల్తానా




**నల్గొండ నవంబర్ 1 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం శివాజీ నగర్ మున్సిపల్ పార్క్ సమీపంలో పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో శనివారం హ్యాపీ హాలోవిన్ కార్యక్రమాన్ని ఉరీనా సుల్తానా ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు చిన్నపిల్లల యొక్క మానసిక, భౌతికంగా బలపడడానికి, ఆడుతూ పాడుతూ ఒత్తిడి లేని నేను అందించడం, తమ తమ ఆట పాటల ద్వారా సృజనాత్మకతను వెలికి తీయడం, భవిష్యత్తులో మరిన్ని లెర్నింగ్ బై డూయింగ్ అని నినాదంతో మరిన్ని కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు,, విద్యార్థిని,, విద్యార్థులు,, తల్లిదండ్రులు,, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక




**చౌటుప్పల్.నవంబర్ 01. ప్రభాత సూర్య :**చౌటుప్పల్ పురపాలక కేంద్ర పరిధి చిన్న కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7,8వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్ తెలిపారు. గత నెల 31వ తేదీ శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ -14 ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎం ప్రణీత, సిహెచ్ శివాని, అలాగే ఏడో తరగతి చదువుతున్న సిహెచ్ కార్తికేయలు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వికారాబాద్ లో ఈనెల 3 నుంచి 5తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ -14 విభాగాలలో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నెగ్గి జాతీయస్థాయిలోకి ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మారిషస్‌లో భారతీయుల జీవితాలు

మారిషస్ ద్వీపంలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసు కోవడానికి మారిషస్ నవంబర్ నెల 2వ రోజును భారతీయ రాక దినోత్సవంగా జరుపుకుంటుంది. 1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ క్రింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలసకార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. ఈ కార్మికులు నవంబర్ 2, 1834 ఆదివారం నాడు కాలనీకి చేరుకున్నారు. వారి ల్యాండింగ్‌కు నవంబర్ 3 సోమవారం నాడు అనుమతి లభించింది. మరుసటి రోజు వారు మారిషస్ గడ్డపై అడుగు పెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు. భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది. ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్‌పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలుగా కలిగి ఉంది. 1630- 1710 డచ్ కాలనీగా 1715 -1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికెట్ అనబడే 231 టన్నుల బరువు నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే మాదిరి ఓడ రెండు సార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగుభాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవతరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్యలో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వభాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చుకోవడంతోపాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్యపఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు. మారిషస్ దీవిలో తెలుగు భాషోన్నతికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.


# అవినీతి రహిత భారతం సాధ్యమేనా !



ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమం టున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో/స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండా పోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్‌లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిత్తికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు వర్ధిల్లడం విచారకరం.

భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, పిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమా కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసరమని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది. విజిలెన్స్: మన సమిష్టి బాధ్యత (విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబులిటీ)" అనే థీమ్‌ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు. "సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోక్సవాల్లో భాగంగా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్ఎ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

# తెలుగువారికి బృహత్సంహితలు



పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటక కర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝురీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశు ల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాథునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాథుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

# అభివృద్ధికి అవకాశమివ్వండి

-మొదటిపేజీ తరువాయి

వాళ్లకు అవకాశమిచ్చారు. మూడుసార్లు పార్లమెంట్‌లో బీజేపీ వాళ్లకు అవకాశమిచ్చారు. ఈ ఒక్కసారి నన్ను నమ్మండి.. ఒక్క అవకాశమివ్వండి. నవీన్‌యాదవ్‌కు ఓటు వేయండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత, మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నగరంలో ఏ పని చేయాలన్నా నా వెంట ఉండి.. నాతోపాటు పరుగెత్తేటోడు రావాలి" అని ఓటర్లనుద్దేశించి రేవంత్ అన్నారు.

**అన్ని సమస్యలకు వారే కారణం..**

జూబ్లీహిల్స్‌లో గతంలో ఎప్పుడూ సమస్యలు లేవన్నట్లుగా, ఇప్పుడే సమస్యలు వచ్చినట్లుగా బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఈ ప్రాంతంతో సీసీ రోడ్లు లేకపోవడానికి, తాగునీరు రాకపోవడానికి, ఇళ్లపై ఎక్స్‌టెన్షన్ వైర్లు ఉండడానికి పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కారణం కాదా? అని ప్రశ్నించారు. వాళ్లు చెప్పే అబద్ధాలు, లేవనెత్తుతున్న సమస్యలకు వారే కారణమన్నారు. పదేళ్లు అధికారంలో వాళ్లుంటే.. తాము వచ్చి రెండేళ్లు కూడా కాలేదని గుర్తు చేశారు. ఈ కొద్ది సమయంలోనే ఈ ప్రాంతంలో 14,159 రేషన్‌కార్డులు ఇచ్చామని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎక్కడో పోయేవని, ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుంటే పేదోళ్లు తింటున్నారని అన్నారు. పేదల బస్తీలో ఇళ్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, 67 లక్షల మహిళా సంఘాలకు పెత్తనం ఇచ్చామని, వెయ్యి ఆర్టీసీ బస్సులు, జిల్లాల్లో పెట్రోల్ బంకులు నడిపే బాధ్యతలు ఇచ్చామని వివరించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను అమ్మడానికి హైటెక్ సిటీలో ఇందిరా బజార్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత బస్సుతో ఆడబిడ్డలకు రెండు, మూడు వేలు మిగులుతున్నాయని తెలిపారు. మెట్రోరైలు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీని కాంగ్రెస్ తీసుకొచ్చిందని, హైదరాబాద్‌లో వైఎస్సార్, చంద్రబాబు చేసిన అభివృద్ధి తప్ప.. కేసీఆర్ ఏమి చేశారో చెప్పాలని అన్నారు. మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. "వారికి అన్యాయం చేసినది నువ్వు కాదా? మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ కల్పిస్తే.. మోదీతో జత కట్టి ట్రిపుల్ తలాక్‌కు, 370 ఆర్టికల్‌కు, పౌరసత్వ సవరణ చట్టానికి రాజ్యసభ, లోక్‌సభలో మీ పార్టీ ఓట్లేసి మద్దతిచ్చింది నిజం కాదా?" అని రేవంత్ నిలదీశారు.



**ఆడబిడ్డను మంచిగా చూసుకోలేనోడు..**

చెల్లెలు సునీతమ్మను గెలిపించి కన్నీళ్లు తుడవాలంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయన తీరు సొంత చెల్లెలికి అన్నం పెట్టలేదుగానీ.. చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేపిస్తా అన్నట్లుగా ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తోడబుట్టిన చెల్లెలికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. "నాన్న సంపాదించిన వేల కోట్ల అక్రమ ఆస్తుల్లో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి వెళ్లగొట్టావు. అలాంటి నువ్వు.. మాగంటి సునీతమ్మను మంచిగా చూసుకుంటావా.? సునీతమ్మను ముందర నిలబెట్టి ఓట్లు వేయించుకొని గెలవాలని ప్రయత్నం చేస్తున్నారు. సిగ్గుంటే మీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని రేవంత్ అన్నారు. ఇక్కడ మట్టి ఉంది, బురద ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, మరి రెండుసార్లు కేంద్ర మంత్రి అయ్యి మట్టితీసి సీసీ రోడ్డు వేసేందుకు నిధులేమైనా తెచ్చారా? అని రేవంత్ ప్రశ్నించారు. పోలింగ్‌కు ఇంకా పది రోజుల సమయం ఉందని, ప్రధాని మోదీ దగ్గరికెళ్లి ఏమి తెస్తారో తీసుకురావాలని సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డి బట్టలు చించుకుంటున్నారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆయనకేం బాధ? ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పదవేమన్నా కిషన్‌రెడ్డి బాబు జాగీరా? అని ధ్వజమెత్తారు.

**బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు..**

బోరబండ చౌరస్తాకు దివంగత నేత పి.జనార్ధన్‌రెడ్డి పేరు పెట్టాల్సిందిగా ఇక్కడి వారు సూచించారని సీఎం రేవంత్ తెలిపారు. విజయోత్సవ ర్యాలీకి వచ్చి ఈ చౌరస్తాకు పీజేఆర్ బోరబండ చౌరస్తా అని పేరు పెట్టడంతోపాటు పీజేఆర్ విగ్రహాన్ని కూడా పెట్టిస్తానని ప్రకటించారు. ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించడానికి మళ్లీ వస్తానని చెప్పారు. అవసరమైన నిధులు ఇస్తానని, పట్టాలున్నవారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా అవకాశమిస్తానని హామీ ఇచ్చారు. అవతలి పార్టీవారు మాత్రం ఏం చేసినా, ఎన్ని ఓట్లేసినా రారని, దొంగల్లా దొరక్కుండా పోతారని ఆరోపించారు. ఇప్పుడు ఓట్లున్నాయని వచ్చారే తప్ప.. 20 నెలల్లో వారి ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చారా? ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా?

-మొదటిపేజీ తరువాయి

చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తాము ఇంటింటి ప్రచారం కోసం చేపట్టిన కార్పెట్ బాంబింగ్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు రాంచందర్‌రావు తెలిపారు. ప్రజల మద్దతుతో ఏ బాంబింగ్ అయినా చేస్తామని హెచ్చరించారు. ప్రజలే కాంగ్రెస్ పాలిట అణుబాంబులుగా మారడం ఖాయమన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు అందబోవంటూ సీఎం రేవంత్, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా తమ ప్రాంతం మరో పాతబస్తీ అవుతుందేమోనని జూబ్లీహిల్స్ సెగ్మెంటులో స్థానికులు ఆందోళన చెందుతున్నారని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. 111 జీవోతో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన రేవంత్, ఇప్పుడు ఆ భూములను ఎందుకు వెనక్కి తీసుకోవడం లేదని ఎంపీ రఘునందన్‌రావు నిలదీశారు. కాంగ్రెసకు ఎంఐఎం తోకపార్టీ అని బీజేపీ శాసన సభాపక్ష ఉపనేత పాయల్ శంకర్ విమర్శించారు.

**అభయ హస్తం కాదు... భస్మాసుర హస్తం**

'కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు ప్రకటించింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. పేదలపై కాంగ్రెస్ పెట్టిన ఈ హస్తం అభయ హస్తం కాదు... భస్మాసుర హస్తం' అని బీజేపీ తన చార్జిషీట్‌లో తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ మేనిఫెస్టో.. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు అని ఆరోపించింది.

**సీఎం రేవంత్‌పై ఈసీకి బీజేపీ ఫిర్యాదు**

సీఎం రేవంత్‌రెడ్డి సైనికుల పోరాటాన్ని అవమానపరిచారని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ ఎన్నికల సంఘానికి బీజేపీఫిర్యాదు చేసింది. సీఎం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపించింది. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఉప నేత పాయల్ శంకర్‌తో పాటు పార్టీ నాయకుల బృందం శనివారం ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేసింది.

# తగ్గుతున్న వేతన అంతరం

హైదరాబాద్

భారత్‌లో కొన్ని రంగాల్లో పురుషులు%-% మహిళల మధ్య వేతన అంతరం క్రమంగా తగ్గుతోంది. ముఖ్యంగా మార్కెటింగ్, సేల్స్ రంగాల్లో జెండర్ పే గ్యాప్ తగ్గుదల నమోదైనట్టు సర్వేల్లో తేలింది. ఆయా రంగాల్లో అమెరికా, ఫ్రాన్స్, కెనడాలలో ఈ అంతరం అత్యధికంగా ఉండగా, మనదేశంలో మాత్రం ప్రపంచంలోనే అతి తక్కువగా లింగ వేతన అంతరాలు ఉన్నట్టు 'డీల్'సంస్థ 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ కంపెన్సేషన్ రిపోర్ట్%-%2025'లో తెలిపింది. భారత్‌లో పురుషులు, మహిళల సగటు జీతాలు ప్రస్తుతం దాదాపు ఒకేలా ఉన్నాయని, ఏడాదికి 13%-% 23 వేల అమెరికన్ డాలర్ల మధ్య ఉన్నట్టుగా వెల్లడించింది. ఇది పెరుగుతున్న వేతన సమానత్వం, డేటా ఆధారిత పరిహార నమూనాల వినియోగానికి సంకేతమని పేర్కొంది. అయితే, టెక్, ప్రొడక్ట్ ఇతర రంగాల్లో మాత్రం వేతన అంతరం ఇంకా ఎక్కువగానే ఉందని తెలిపింది.

**సర్వేలోని కీలక అంశాలు..**

? ఈ అధ్యయనంలో 150 దేశాలలో పది లక్షలకు పైగా కాంట్రాక్టు కార్మికులు, 35 వేల కంటే ఎక్కువ మంది కస్టమర్లు పాల్గొన్నారు.

? భారత్‌లో ఇంజనీరింగ్, డేటా నిపుణుల సగటు వేతనం ఏడాదికి 40 శాతం తగ్గిందని, 2024లో 36 వేల అమెరికన్ డాలర్ల నుంచి 2025లో 22 వేల అమెరికన్ డాలర్లకు తగ్గిందని కూడా నివేదికలో తెలిపారు.




ఇండియాలో 60 నుంచి 70 శాతం పూర్తికాల ఉద్యోగులు, 30 నుంచి 40 శాతం కాంట్రాక్ట్ కార్మికులతో హైబ్రిడ్ వర్క్‌ఫోర్స్ నిర్మాణంపై ఎక్కువగా ఆధారపడటం కొనసాగుతోందని పేర్కొంది.

? టెక్నాలజీ, స్పెషలిస్ట్ సేవలకు అత్యధిక సగటు పరిహారాన్ని యూఎస్, యూకే, కెనడా అందిస్తున్నాయని నివేదిక తెలిపింది. నైపుణ్యాల కొరత, పరిమిత బెంచ్‌మార్క్ డేటా కారణంగా ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మార్కెటింగ్ కమాండ్ ఉద్యోగాలు 20 నుంచి 25 శాతం వరకు ప్రీమియంలను చెల్లిస్తున్నట్టు తేల్చింది. 2021 నుంచి భారత్, బ్రెజిల్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో టెక్నాలజీ నిపుణులకు మధ్యస్థ ఈక్విటీ గ్రాంట్లు కూడా క్రమంగా పెరిగినట్టు తెలిపింది. ఈక్విటీ ప్యాకేజీ పరిమాణంలో యూఎస్ ముందంజలో ఉండగా.. కెనడా, ఫ్రాన్స్ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత, ఉత్పత్తి రంగాల్లో లింగ వేతన అసమానతలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. 'లింగ వేతన అంతరం గణనీయంగా తగ్గిన కొన్ని దేశాలలో భారత్ ఒకటిగా ఉండటం ప్రోత్సాహకరంగా ఉంది. ఈ పురోగతి పక్షపాతం కంటే యోగ్యతకు ప్రతిఫలమిచ్చే న్యాయబద్ధత, పారదర్శకత, డేటా ఆధారిత పరిహార నమూనాల వైపు విస్తృత మార్పును ప్రతిబింబిస్తుంది'అని డీల్ ఏపీఏసీ జనరల్ మేనేజర్ మార్క్ సామ్లాల్ పేర్కొన్నారు.

## రేపటి నుంచి ప్రైవేటు కాలేజీలు బంద్

-మొదటిపేజీ తరువాయి

ఫీజు బకాయిలు చెల్లించేవరకు కళాశాలలను తెరిచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 6న ప్రైవేటు కాలేజీల్లో పనిచేస్తున్న లక్షన్నర మంది సిబ్బందితో హైదరాబాద్‌లో సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తామన్న రూ.900 కోట్లు ఆదివారం సాయంత్రంలోగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిధులు విడుదల చేయకుంటే సోమవారం నుంచి బంద్ కొనసాగుతుందని స్పష్టంచేశారు. పరీక్షలు వాయిదా వేయాలని యూనివర్సిటీలు కోరుతున్నామని చెప్పారు. ఈ నెల 10 లేదా 11న పది లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను, కలెక్టరేట్లను ముట్టడిస్తామని తెలిపారు. రూ.1,200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరితే ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. ఇప్పటివరకు కేవలం రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి క్షమాపణ చెప్పారు. ఈ సమావేశంలో ఫతి సెక్రటరీ జనరల్ కెఎస్.రవికుమార్, వైస్ చైర్మన్ అల్లాపూర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. బీజేపీతో పేగు బంధం

హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెసతో ఉన్నది ఫేక్ (నకిలీ) బంధమని, ఆయనది బీజేపీతో పేగు బంధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. పిల్లనిచ్చిన మామను బండ బూతులు తిట్టిన వ్యక్తి, సెటిల్‌మెంట్లు, బ్లాక్ మెయిలింగ్‌లు చేసిన వ్యక్తి సెంటిమెంట్ గురించి మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి గల్లంతవడం ఖాయమని, ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని రేవంత్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెసకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెసకు డిపాజిట్ రాకపోతే 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌కు మద్దతుగా శనివారం రాత్రి రహమత్‌నగర్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. "ఒక్క సీటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. 14 మంది మంత్రులు గల్లీ గల్లీలో తిరుగుతున్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ ధమ్కీ ఇస్తున్నారు. అసలు రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిందేమిటీ? ఏం చేశారని రద్దు చేస్తారు. పింఛన్ల పెంపు, యువతులకు స్కూటీలు, తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్లు అని మాట ఇచ్చి తప్పారు. ఇచ్చింది ఒక్కటే మహిళలకు ఫ్రీ బస్సు. అది కూడా మగవాళ్లకు చార్జీలు డబుల్ వసూలు చేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. మాగంటి గోపీనాథ్ ఎస్పీఆర్ హిల్స్‌లో కోట్ల విలువైన భూమిని కాపాడారని, ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిపిస్తే ఆ స్థలంలో స్టేడియం కట్టి గోపీనాథ్ పేరు పెడమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో 4 లక్షల మంది బీఆర్ఎసకు ఓటేస్తే, రాష్ట్రంలోని 4 కోట్ల మందికి మేలు జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసను దెబ్బకొడితేనే వాళ్లు ఇచ్చిన హామీలు అమలవుతాయన్నారు. జూబ్లీహిల్స్‌లో ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే పక్కనే ఉన్న తెలంగాణ భవన్‌లోంచి తాము వెంటనే వచ్చి అండగా నిలబడతామని చెప్పారు.

**బీఆర్ఎసలో చేరిన పలువురు నేతలు**

తెలంగాణ టీడీపీకి చెందిన పలువురు నేతలు శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎసలో చేరారు. వారికి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలంటే జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకోవాలని, ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో రూ.44 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు.

## నిర్మాణ రంగంపై 'బిహారీ' దెబ్బ



-మొదటిపేజీ తరువాయి

వెళ్లిన కొందరు బిహారీలు ఇక ఎన్నికల తర్వాతే తిరిగి పనికి వస్తారని ఓ నిర్మాణదారుడు తెలిపారు. ఇప్పటికే కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న తెలంగాణలో బిహార్ ఎన్నికల రూపంలో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

**8%-%10 లక్షల మంది బిహారీలు..**

బిహార్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం సుమారు 45.78 లక్షల మంది బీహారీలు వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 25%-%30 లక్షల మంది వలస కార్మికులు ఉండగా.. ఇందులో బిహార్ నుంచే సుమారు 8%-%10 లక్షల మంది ఉంటారని అంచనా. ఇందులో 80 శాతం బ్లూ కాలర్ వర్కర్లు కాగా.. మిగిలిన వారు వైట్ కాలర్ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఉంటారు. బిహారీలు ఎక్కువగా గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో వలస వచ్చి స్థానికంగా ఉపాధి పొందుతున్నారు. హైదరాబాద్‌లో ఎక్కువగా బోరబండ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట, సికింద్రాబాద్‌లో నివసిస్తున్నారు.

**గ్రేటర్ రియల్టీపై ప్రభావం..**

దేశవ్యాప్తంగా నిర్మాణ రంగానికి వచ్చే ఐదేళ్లలో 4.5 కోట్ల మంది నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి అవసరం ఉంటుందని అంచనా. ప్రస్తుతం మన రాష్ట్రంలో వేర్వేరు రాష్ట్రాల నుంచి సుమారు 18 లక్షల మంది వలస కార్మికులు ఇక్కడకు వచ్చి నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారని భారత స్థిరాస్తి డెవలపర్ల సమాఖ్య (క్రెడాయ్) తెలంగాణ అధ్యయనం వెల్లడించింది. ప్రధానంగా బిహారీలు హైదరాబాద్‌లో నిర్మాణ రంగంతో పాటు రైస్ మిల్లులు, చికెన్ షాపులు, పారిశ్రామిక వాడల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. తాజాగా బిహార్ ఎన్నికల నేపథ్యంలో వీరిలో చాలా మంది సొంతూళ్లకు పయనమవుతున్నారని, దీంతో నిర్మాణ పనులు నెమ్మదించే అవకాశాలున్నాయని క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# నక్సలిజం త్వరలోనే అంతం

రాయ్‌పూర్

దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమయ్యే రోజు ఇక ఎంతో దూరంలో లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మావోయిస్టుల ప్రభావం ఇప్పటికే చాలావరకు తగ్గిపోయిందని చెప్పారు. ఆయన శనివారం ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. రూ.14,260 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి 25 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో నవ రాయ్‌పూర్‌లో నిర్వహించిన 'రజత్ మహోత్సవ్'లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రగతి ప్రయాణం తనకు ఆనందం కలిగిస్తోందని అన్నారు. 25 ఏళ్ల క్రితం నాటిన విత్తనం ఇప్పుడు వటవృక్షంగా మారిందని ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ 25 ఏళ్ల ప్రయాణం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఒకప్పుడు నక్సలైట్ల హింసాకాండకు, వెనుకబాటుతనానికి ప్రతీక అయిన రాష్ట్రం నేడు అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి మారుపేరుగా మారిందని హర్షం వ్యక్తంచేశారు. నక్సల్స్ హింసాకాండ నుంచి రాష్ట్రం విముక్తి పొందడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. మావోయిస్టుల సిద్ధాంతం వల్ల అధోగతే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి లొంగిపోతుండడం శుభపరిణామం అని అభివర్ణించారు. వారు భారత రాజ్యాంగం స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తున్నారని పేర్కొన్నారు. శాసనసభ అంటే కేవలం చట్టాలు చేసే వేదిక కాదని.. రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దే మహోన్నత క్షేత్రమని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కూడా నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.

**రామచరిత మానస్ పఠనం**

16వ శతాబ్దంలో తులసీదాస్ రచించిన రామచరిత మానస్‌లోని ఓ శ్లోకాన్ని ప్రధాని మోదీ పఠించారు. సుపరిపాలనకు శ్రీరాముడి ఆశయాలే నాంది అని తెలిపారు. 'అభివృద్ధి చెందిన భారత్' అనే దార్శనికతకు ఆయనే స్ఫూర్తి అని పేర్కొన్నారు. శ్రీరాముడి తల్లి



జన్మస్థలం ఛత్తీస్‌గఢ్‌లోనే ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్‌కు రాముడు ప్రియమైన మేనల్లుడు అని వ్యాఖ్యానించారు. సామాజిక సామరస్యం, సమానత్వానికి శ్రీరాముడి ఆశయాలే పునాది అని ఉద్ఘాటించారు. సమాజంలో వివక్ష అంతం కావాలని, అందరికీ సామాజిక న్యాయం దక్కాలని అకాంక్షించారు.

**శాంతి శిఖర్ ధ్యాన కేంద్రం ప్రారంభం**

అంతర్జాతీయంగా ఎలాంటి సంక్షోభం తలెత్తినా మొదట భారత్ ప్రతిస్పందిస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. బాధితులకు తగిన సాయం అందించేందుకు దేశం ముందుకు వస్తోందని అన్నారు. నవ రాయ్‌పూర్‌లో బ్రహ్మకుమారీలకు సంబంధించిన శాంతి శిఖర్ సెంటర్ ఫర్ స్పిరిచ్యువల్ లెర్నింగ్ అండ్ మెడిటేషన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. రాష్ట్రాల అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధి సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. ప్రతి మనిలో మనం శివుడిని దర్శిస్తున్నామని చెప్పారు. ప్రపంచం సౌభాగ్యంతో విలసిల్లాలని, అందరిలోనూ మానవత్వం నెలకొనాలని కోరుకోవడం మన సంప్రదాయమని తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ అనే ఆశయ సాధనకు తోడ్పాటు అందించాలని బ్రహ్మకుమారీలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి ఈ రోజుతో 25 ఏళ్లు పూర్తయ్యాయని, ఇది చాలా ప్రత్యేకమైన దినమని చెప్పారు. జార?ండ్, ఉత్తరాఖండ్ కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నాయని గుర్తుచేశారు. మరికొన్ని రాష్ట్రాలు కూడా అవతరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు శుభాభినందనలు ప్రధానమంత్రి తెలియజేశారు.

**శ్రీసత్యసాయి సంజీవని ఆసుపత్రి సందర్శన**

నవ రాయ్‌పూర్‌లో శ్రీసత్యసాయి సంజీవని హాస్పిటల్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు చేశారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమంలో భాగంగా ఈ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయించుకున్న చిన్నారులతో మాట్లాడారు. వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు.

# 'చతుర్ముఖి' వ్యూహాన్ని ఛేదిస్తేనే పీఠమెక్కేది!

బిహార్

బిహార్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. మరోమారు పట్నా గద్దెనెక్కేందుకు నితీశ్ ఉవ్విళ్లూరుతుంటే ప్రస్తుత ఎన్నికల సంగ్రామంలో ఆయనను పడగొట్టేందుకు ఆర్జేడీ యువనేత తేజస్వీ యాదవ్ వ్యూహాలు రచిస్తున్నారు. సమరంలో ఎవరు గట్టెక్కుతారో నిర్ణయించే గెలుపు వ్యూహాలు మాత్రం రాజధాని పాటలీపుత్రలో కాకుండా రాష్ట్రంలోని నాలుగు విభిన్న ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి సమీకరణాల్లో దాగి ఉన్నాయి.

సీమాంచల్‌లోని మతపరమైన ఓటు బ్యాంకు, మిథిలాంచల్‌లోని ఈబీసీల మద్దతు, మగధ్‌లోని దళిత ఓటర్లు, భోజ్‌పూర్‌లోని గ్రామీణ%–%పట్టణ వ్యత్యాసాలు అనే ఈ 4 అంశాలపైనే అధికార, విపక్ష కూటముల భవిష్యత్ ఆధారపడి ఉంది. నితీశ్ పాలనపై తీర్పుతో పాటు కుల, ప్రాంతీయ అస్తిత్వాల మధ్య జరుగుతున్న ఈ పోరు అటు ఎన్డీఏ, ఇటు ఇండియా కూటములకు అసలుసిసలు పరీక్ష పెడుతోంది. కుల సమీకరణాల పునాదులపై జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో, ఎన్డీఏ 'డబుల్ ఇంజిన్'నినాదం, మహాగఠ్‌బంధన్ 'సామాజిక న్యాయం'హామీ రెండూ పదునైన అస్త్రాలే.

సీమాంచల్: మహాగఠ్‌బంధన్ కోటలో 'చీలిక'గండం

సీమాంచల్‌లో కిషన్‌గంజ్, అరేరియా, పూర్నియా, కతిహార్ అనే నాలుగు ఉపప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 28 స్థానాలున్నాయి సీమాంచల్ అనేది బిహార్‌లోని ముస్లిం ప్రాబల్య ప్రాంతం. కిషన్‌గంజ్‌లో దాదాపు 70 శాతం జనాభా ముస్లింలు కాగా, ఇతర జిల్లాల్లో 35%–%45 శాతం వరకు ఉంటారు. ఇది సహజంగానే ఆర్జేడీ%–%కాంగ్రెస్ కూటమికి కంచుకోట. 'ముస్లిం %–%యాదవ్'సమీకరణంలో 'ముస్లిం'ఓటు బ్యాంకు ఇక్కడ అత్యంత బలంగా ఉంది. అయితే గత ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం ఇక్కడ 5 స్థానాలను గెలుచుకుని, మహాగఠ్‌బంధన్ అవకాశాలను దారుణంగా దెబ్బతీసింది.

ఈసారి 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహాగఠ్‌బంధన్ ఓట్ల ఏకీకరణే లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీని ఓడించాలంటే తమ కూటమికి పడే ఓట్లు చీలకుండా కాపాడుకోవాలని మహాగఠ్‌బంధన్ చూస్తోంది. ఎంఐఎం అనేది బీజేపీ 'బీ%–%టీమ్'అని, ఓట్లు చీల్చడానికే వచ్చిందని ప్రచారం చేస్తూ, తమ సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మహాగఠ్‌బంధన్ కూటమి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఎన్డీఏ పూర్తిగా మహాగఠ్‌బంధన్ ఓట్లు ఎంత ఎక్కువగా చీలితే తమకు అంత లాభం చేకూరుతుందని ఎన్డీఏ కూటమి భావిస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా ముస్లింలలో వెనుకబడిన వర్గాలకు గాలమేస్తోంది.

మిథిలాంచల్: నితీశ్‌కు అసలు సిసలు అగ్నిపరీక్ష

మిథిలాంచల్‌లో ప్రధానంగా దర్భంగా, మధుబని, సమస్తిపూర్, సహర్సా, సుపాల్, మధేపుర ప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 50%–%60 స్థానాలున్నాయి. ఇది అత్యంత సంక్లిష్టమైన సామాజిక సమీకరణాలున్న ప్రాంతం. బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు (బీజేపీ ఓటు బ్యాంకు), యాదవులు (ఆర్జేడీ బలం) ఇక్కడ బలంగా ఉన్నారు. అయితే, ఫలితాలను శాసించేది మాత్రం ఈబీసీ (అత్యంత వెనుకబడిన వర్గాలు). మల్లా, టెలీ, ధానుక్ వంటి అనేక చిన్న కులాలు సీఎం నితీశ్ కుమార్‌కు అండగా నిలుస్తున్నాయి. అయితే 'సన్ ఆఫ్ మల్లా'గా పిలుచుకునే ముఖేశ్ సహనీకి నిషాద్ కమ్యూనిటీపై గట్టి పట్టుంది. ఈయన ప్రస్తుతం మహాగఠ్‌బంధన్ కూటమిలో ఉండటం వారికి కలిసి రానుంది.

ఈ ప్రాంతంలో ఎన్డీఏ తన సంప్రదాయ ఓటు బ్యాంకుకు తోడుగా ఈబీసీలను కలుపుతోంది. నితీశ్‌ను ముందు నిలిపి ఈబీసీ ఓట్లను, అగ్రవర్ణాల ఓట్లను కొల్లగొట్టాలని ఎన్డీఏ ఆశపడుతోంది. ఈ కూటమి 2020లో మెరుగైన ప్రదర్శన చేసి 34 సీట్లు గెలుచుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'సహనీ'తో ఎన్డీఏ ఓట్లకు గండి కొట్టే ప్లాన్ చేస్తోంది. ముస్లిం, యాదవ్‌లతోపాటు ఈసారి మల్లాలను, వామపక్ష పార్టీలకు దగ్గరగా ఉన్న శ్రామిక వర్గాలను ఏకం చేయాలని విపక్షపార్టీలు ఆశిస్తున్నాయి. నితీశ్‌పై ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఈబీసీ ఓట్లను తమ వైపు తిప్పుతుందని మహాగఠ్‌బంధన్ గట్టిగా నమ్ముతోంది. ఇది నితీశ్ విశ్వసనీయతకు అసలైన పరీక్ష.

మగధ్: 'లెఫ్ట్'జోరుకు కళ్లెం!

మగధ్ ప్రాంతంలో గయా, జెహానాబాద్, ఔరంగాబాద్, నవాడా, అర్వాల్ అనేవి ముఖ్యమైనవి. ఇక్కడ సుమారు 28 స్థానాలున్నాయి. మగధ్ ప్రాంతం ఆర్జేడీ, వామపక్షాలకు కంచుకోట. ఇక్కడ యాదవులు, దళితులు/మహాదళితులు (ముసహర్, పాశ్వాన్), భూమిహార్ల జనాభా ఎక్కువ. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీకి బలమైన కేడర్ ఉంది. 2020లో ఎన్డీఏ ఇక్కడ ఘోర పరాజయం చవిచూసింది. ఈ ప్రాంతంలోని 26 స్థానాల్లో మహాగఠ్‌బంధన్(ముఖ్యంగా ఆర్జేడీ, సీపీఐ %–%ఎంఎల్) ఏకంగా 20 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఈ ప్రాంతాల్లో ఎన్డీఏలోని జితన్ రాం మాంఝీ (హెచ్ఏఎం పార్టీ), చిరాగ్ పాశ్వాన్ (లోక్‌జనశక్తి%–%పాశ్వాన్) గత కొంతకాలంగా బలాన్ని పుంజుకుంటున్నారు.

ఈ దళిత మిత్రుల సాయంతో 2020 నాటి ఓటమికి బదులు తీర్చుకోవాలని ఎన్డీఏ కూటమి కంకణం కట్టుకుంది. గయా ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి మాంఝీ (ముసహర్ నేత), చిరాగ్ పాశ్వాన్ (పాశ్వాన్ నేత) ద్వారా విపక్షాల దళిత ఓటు బ్యాంకును చీల్చాలని ఎన్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'ఆర్జేడీ (యాదవ్), సీపీఐ%–%ఎంఎల్ (అణగారిన వర్గాలు/దళితులు) అనే విజయవంతమైన ఫార్ములాను నమ్ముకుంది. ఈసారి కూడా తమను అదే ఫార్ములా విజయతీరాలకు చేర్చనుందని బలంగా నమ్ముతోంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మగధ్ ప్రాంతంలో తప్పనిసరిగా మోదీ మ్యాజిక్ పనిచేయాల్సిందే. 2020లో గెలిచిన ఆరు సీట్లను పెంచుకుని ఈసారి కనీసం 15 సీట్లలో విజయపతాక ఎగరేస్తేనే అధికారంపై ఆశలు బలపడతాయి.

భోజ్‌పూర్: నగరాలపై 'కమలం'ఆశ

భోజ్‌పూర్ పరిధిలో పట్నా, భోజ్‌పుర్(ఆరా), రోహ్‌తాస్, బక్సర్, కైమూర్ ప్రాంతాలున్నాయి. ఇక్కడ మొత్తంగా దాదాపు 46 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని రాజ్‌పుత్‌ల గడ్డగా పిలుస్తారు. అగ్రవర్ణాలలో రాజ్‌పుత్‌ల ఆధిపత్యం ఎక్కువ. ఆర్‌జేడీకి మద్దతుగా నిలబడే యాదవ్, జేడీయూకు మద్దతుగా నిలిచే కుర్మీ%–%కోయిరీల సంఖ్య కూడా ఈ ప్రాంతంలో అధికంగా ఉంటుంది. పట్నాలోని పట్టణ ఓటర్లు (కాయస్థులు, బనియాలు) బీజేపీకి మద్దతునిస్తున్నారు.

2020లో మగధ్ లాగే భోజ్‌పూర్ గ్రామీణ ప్రాంతాల్లో మహాగఠ్‌బంధన్ అద్భుతమైన ప్రదర్శన చేసి 43 స్థానాలకు గాను ఏకంగా 30 చోట్ల విజయం సాధించడం విశేషం. ఇక్కడ పట్టు సాధించేందుకు ఎన్డీఏ పట్టణ ఓటును, అగ్రవర్ణాలను ఏకీకరణ చేస్తూనే ఈబీసీ, ఓబీసీలను కలుపుకుపోయే ఫార్ములాతో బరిలోకి దిగుతోంది. మహాగఠ్‌బంధన్ మాత్రం గ్రామీణ పట్టు నిలుపుకునే యత్నం చేస్తోంది. ఈ చతుర్ముక పోరులో విజయం సాధించేది ఎవరో తెలియాలంటే ఫలితాల వెల్లడిదాకా ఆగక తప్పదు.

## అక్టోబర్ నెల లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

**న్యూ ఢిల్లీ :** అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ (అఉూ), స్టేట్ జీఎస్టీ (ాఉూ), ఇంటిగ్రేటెడ్ ఉూ (ఎఉూ) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళఇ్లు మాత్రం తగ్గాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్–అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం.భారత జీఎస్టీ వ్యవస్థ 2024–25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి.

# ఇస్రో భారీ ప్రయోగం

సూళ్లూరుపేట/తిరుమల

భారీ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. 4,410కిలోల అత్యంత బరువైన సీఎమ్ఎస్–3 (సమాచార) ఉపగ్రహాన్ని ఆదివారం కక్ష్యలోకి చేర్చనుంది. భారత భూభాగం నుంచి గతంలో ఎన్నడూ ఇంత బరువైన ఉపగ్రహాన్ని పంపిన చరిత్ర లేదు. దీంతో 'బాహుబలి'గా పిలిచే అత్యంత శక్తివంతమైన రాకెట్ ఎల్‌వీఎమ్ 3–ఎమ్ 5ను ఇస్రో సిద్ధం చేసింది. ఉపగ్రహాన్ని 'బాహుబలి' ద్వారా కక్ష్యలోకి చేర్చే మిషన్ ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు మొదలవుతుంది. రాకెట్ భూమి నుంచి నింగిలోకి ఎగిరిన 16.09 నిమిషాలకు జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి (జీటీవో) ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుంది. మూడు దశల్లో ఇది సాగుతుంది. సైనిక సమాచార అవసరాల కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. ఈ ప్రక్రియ కు సంబంధించిన కౌంట్‌డౌన్ తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండో ప్రయోగ వేదిక వద్ద శనివారం సాయంత్రం 5.26 గంటలకు మొదలైంది. 24 గంటలపాటు ఇది కొనసాగుతుంది. రాకెట్‌కు ఇంధనాన్ని నింపే ప్రక్రియను ఇప్పటికే పూర్తిచేసిన శాస్త్రవేత్తలు, అన్ని భాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ కౌంట్‌డౌన్ ప్రక్రియను పరిశీలించారు. లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) శనివారం మరోసారి సమావేశమై, ఈ ప్రయోగానికి తన ఆమోదం తెలిపింది.

**తిరుమల, చెంగాళమ్మ ఆలయాల్లో పూజలు**

ఎల్‌వీఎమ్ 3–ఎమ్ 5 ప్రయోగం భారత సమాచార రంగంలో కీలక ఘట్టంగా నిలవనున్నదని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన, ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు జరిపించారు. అనంతరం సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

**బాహుబలి.. విశేషాలు..**

'బాహుబలి' ఎత్తు 43.5 మీటర్లు. ఇది 4,000 కిలోల వరకు ఉన్న ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ వరకు (జీటీవో), 8,000 కిలోల వరకు ఉన్న ఉపగ్రహాన్ని లో ఎర్త్ ఆర్బిట్ వరకు (ఎల్ఈవో) మోసుకుపోగలదు. 'బాహుబలి' ద్వారా అమలుచేసి న అతిపెద్ద మిషన్లలో ఇది ఐదోవది కానుంది. ప్రతిష్మాత్మకమైన చంద్రయాన్–3 మిషన్ ఇందులో ఒకటి. నిజానికి, బాగా బరువైన ఉపగ్రహాన్ని ఇస్రో గతంలోనూ కక్ష్యలోకి చేర్చింది. అయితే, వాటిని భారత భూభాగం నుంచి కాకుండా.. విదేశాల నుంచి చేపట్టింది. ఇస్రో 2018లో ఫ్రెంచి గయానానుంచి 5,854 కిలోల బరువు ఉన్న జీశాట్–11 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చింది. కాగా, సీఎమ్ఎస్–3 అనేది బహుళ సమాచార ఉపగ్రహం. భారత డిజిటల్, బ్రాడ్‌కాస్ట్ వ్యవస్థల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఈ శాటిలైట్‌ను భూమిమీదా, సముద్రంలోనూ సేవలు అందించేలా సిద్ధంచేశారు. సమాచార సేవలను విస్తరిస్తూ, విపత్తు నిర్వహణ వ్యవస్థలకు మద్దతుగా భారత భూభాగంతోపాటు సమీప సముద్ర ప్రాంతాల్లోని పరిస్థితిని కూడా ఇది విశ్లేషించగలదు.

## సాయుధ పోరాటం.. విఫల మార్గం





గడ్చిరోలి

మావోయిస్టులు ఆయుధాలను వీడి.. ప్రధాన స్రవంతిలో కలిసి పనిచేయాలని ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ భూపతి ఓ వీడియో సందేశంలో కోరారు. ఎవరైనా ఆయుధాలను వీడాలని భావిస్తుంటే సంప్రదించాలంటూ తనది, లొంగిపోయిన మరో మావోయిస్టు నేత రూపేష్ ఫోన్ నంబర్లు ఇచ్చారు. సాయుధ పోరాటాన్ని 'విఫల మార్గం'గా పేర్కొన్న ఆయన... మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టాలన్నారు. పరిస్థితులు మారాయని, ప్రజల మధ్య ఉండి చట్ట పరిధిలో పనిచేయాలని కోరారు. తమ చర్యల వల్ల ప్రజల నుంచి దూరమైన విషయాన్ని వారు గుర్తించాలని సూచించారు. సాయుధ పోరాటాన్ని వీడడానికి సుముఖంగా లేని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మొండి వైఖరిని అవలంబిస్తోందని, మార్పులను గ్రహించడం లేదని విమర్శించారు. తాను, తనతో పాటు లొంగిపోయిన నక్సలైట్లను ద్రోహులంటూ విమర్శిస్తున్న వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని పేర్కొన్నారు. మేధావులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, ముఖ్యంగా గిరిజనుల మేలు కోరేవారు తమ నిర్ణయాన్ని అర్థం చేసుకుని, మద్దతు ఇవ్వాలని కోరారు. గడ్చిరోలి పోలీసులు శనివారం పత్రికా ప్రకటనతో పాటు మల్లోజుల వీడియోను విడుదల చేశారు. ఆయన గత నెల 14న 60 మంది మావోయిస్టులతో, రూపేష్ అలియాస్ సతీష్ గత నెల 17న 200 మంది మావోయిస్టులతో కలిసి పోలీసులకు లొంగిపోయారు.

## కుల రాజకీయాలకు అతీతంగా ఉంటేనే బిహార్ అభివృద్ధి - ప్రశాంత్ కిశోర్



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలిదశకు గడువు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. కుల రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. నీతీశ్ ప్రభుత్వంలో అవినీతి నేతలు ఉన్నారనీ, అశోక్ చౌధరీ అత్యంత అవినీతి పరుడని ఆరోపించారు. "నీతీశ్ ప్రభుత్వంలో అత్యంత అవినీతిపరుడు అశోక్ చౌధరీ. ఆయన జేడీయూలో ఉన్నారు. తండ్రిది కాంగ్రెస్ పార్టీ. కుమార్తె ఎల్‌జేపీ (రామ్ విలాస్).. ఆయన అన్ని పార్టీలకు చెందిన నేత. ఆయన అవినీతిని బయటపెట్టాగానే పరువు నష్టం దావా వేస్తానని నాపై బెదిరింపులకు దిగారు. పది రోజుల తర్వాత ఆయన భయపడి.. ప్రజాకోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. బిహార్ నుంచి రూ.500–1000కోట్లు లూటీ చేసిన ఆయన.. ఇప్పుడు డబ్బులు పంచుతున్నారు" అని జేడీయూ సీనియర్ నేతపై ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆరోపణలు చేశారు. షేక్‌పురాలో ప్రచారం నిర్వహించిన ఆయన అధికార ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బిహార్‌లో 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. తొలి దశ పోలింగ్ నవంబర్ 6న జరగనుంది. నవంబర్ 11న రెండో దశ.. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## బిజినెస్

### దేశీయంగా నియామకాలు ప్రారంభించిన స్టార్‌లింక్




ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ త్వరలో దేశీయంగా కార్యకలాపాలు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందిన కంపెనీ, తాజాగా మొదటి దశ నియామ కాలను ప్రారంభించింది. ఇది దేశ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో కంపెనీ ప్రవేశానికి ఒక ప్రధాన అడుగు కానుంది. త్వరలో కమర్షియల్‌గా సేవలు ప్రారంభించేందుకు సిద్ధమవుతూ, బెంగళూరు కేంద్రంగా పనిచేయడానికి ఈ నియామకాలను చేపట్టింది. తొలుత తక్కువ లేటెన్సీ ఉన్న బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్టార్‌లింక్ భావిస్తోంది. అందులో భాగంగా ఫైనాన్స్, అకౌంటింగ్ ఉద్యోగాలపై దృష్టి సారించింది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, ట్యాక్స్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అసిస్ట్ వంటి పాత్రల కోసం నియామకాలు జరుగుతాయని కంపెనీ తెలిపింది. కాగా, వచ్చే ఏడాది ప్రారంభం నాటికి స్టార్‌లింక్ దేశీయంగా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే అవకాశం ఉంది. ఎర్త్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి కీలక అనుమతుల కోసం ఎదురుచూస్తోంది. మరోవైపు, ఎలన్ మస్క్‌కు చెందిన ఈవీ బ్రాండ్ టెస్లాకు సంబంధించి కూడా నియామకాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే దేశీయంగా కంపెనీ మోడల్ వై కారును విడుదల చేసిన తర్వాత, కొత్తగా 34 మంది ఉద్యోగుల కోసం ప్రకటన జారీ చేసింది. సప్లై చెయిన్, ఇంజనీరింగ్, ఐటీ, కస్టమర్ సపోర్ట్, సేల్స్, ఏఐ, రోబోటిక్స్, ఛార్జింగ్, హెచ్‌ఆర్, వెహికల్ సర్వీస్ లాంటి పలు విభాగాల్లో ఈ నియామకాలు ఉండనున్నాయి.

### విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్లు ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.

# 14,000 ఉద్యోగాల తొలగింపుపై మౌనం వీడిన అమెజాన్ సీఈఓ




టెక్ దిగ్గజం అమెజాన్‌లో ఇటీవల ప్రకటించిన 14,000 ఉద్యోగాల తొలగింపుపై ఆ సంస్థ సీఈఓ ఆండీ జాస్సీ తొలిసారిగా స్పందించారు. ఈ భారీ లేఆఫ్స్‌కు ఆర్థిక ఇబ్బందులు గానీ, కృత్రిమ మేధస్సు వ్యాప్తి గానీ కారణం కాదని ఆయన స్పష్టం చేశారు. కంపెనీ వేగంగా విస్తరించడం వల్ల దెబ్బతిన్న 'కార్యాలయ సంస్కృతి'ని సరిదిద్దడానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. 'బిజినెస్ ఇన్‌సైడర్'కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆండీ జాస్సీ మాట్లాడుతూ, "మేము ఇటీవల తీసుకున్న నిర్ణయం వెనుక ఆర్థిక కారణాలు లేవు. ప్రస్తుతానికి ఏఐ కూడా కాదు. ఇది పూర్తిగా మా కంపెనీ కల్చర్‌కు సంబంధించిన విషయం" అని తెలిపారు. గత కొన్నేళ్లుగా కంపెనీ వ్యాపారాలు, ఉద్యోగుల సంఖ్య, కార్యాలయాలు విపరీతంగా పెరిగాయని, దీనివల్ల సంస్థలో అనవసరమైన స్థాయిలు పెరిగిపోయాయని ఆయన పేర్కొన్నారు. "ఇలా జరిగినప్పుడు, క్షేత్రస్థాయిలో పనిచేసే వారిలో ఓనర్‌షిప్ భావన తగ్గిపోతుంది. ఇది కంపెనీ వేగాన్ని మందగింపజేస్తుంది" అని జాసీ విశ్లేషించారు. అయితే, ఆండీ జాస్సీ వ్యాఖ్యలకు, కంపెనీలోని ఇతర ఉన్నతాధికారుల ప్రకటనలకు మధ్య స్పష్టమైన వైరుధ్యం కనిపిస్తోంది. అక్టోబర్ 28న ఈ తొలగింపులను ప్రకటిస్తూ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గలెట్టి తన బ్లాగ్ పోస్ట్‌లో ఏఐ ప్రభావాన్ని ప్రస్తావించారు. "ఇంటర్నెట్ తర్వాత ఏఐ అత్యంత పరివర్తనాత్మక సాంకేతికత. దీని ద్వారా వేగంగా ఆవిష్కరణలు చేపట్టాలంటే, మా సంస్థ తక్కువ స్థాయిలతో, ఎక్కువ ఓనర్‌షిప్‌తో చురుగ్గా ఉండాలి" అని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, డివైస్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ తపస్ రాయ్ తన బృందానికి పంపిన ఈమెయిల్‌లో, ఓఎస్ అండ్ సర్వీసెస్ టీమ్‌లో ఉద్యోగాలను రద్దు చేస్తున్నామని, మిగిలిన సిబ్బంది పూర్తిగా ఏఐపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ పరిణామాలు గమనిస్తే, ఉద్యోగాల కోత వెనుక ఏఐ వ్యూహం కూడా బలంగానే ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత తొలగింపులు ప్రధానంగా కార్పొరేట్ ఉద్యోగులపై ప్రభావం చూపుతున్నాయి. 2022లో 27,000 మందిని తొలగించిన తర్వాత, అమెజాన్ చరిత్రలో ఇది రెండో అతిపెద్ద లేఆఫ్స్ ప్రక్రియ. సంస్థాగత సామర్థ్యాన్ని పెంచి, వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు కంపెనీ చెబుతోంది. మొత్తం మీద, సీఈఓ 'ఆఫీస్ కల్చర్' కారణమని చెబుతున్నా, ఏఐకి అనుగుణంగా కంపెనీని మార్చుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ కోతలు చోటుచేసుకుంటున్నాయని స్పష్టమవుతోంది.

## ఫాస్టాగ్ యూజర్లకు రిలీఫ్.. కేవైవీ ప్రాసెస్ సులభతరం


నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. వాహనదారులకు ఊరట కల్పించింది. ఫాస్టాగ్ యూజర్లకు నో యువర్ వెహికల్ ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు తెలిపింది. ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ పబ్లిష్ చేసిన అప్డేటెడ్ రూల్స్ ప్రకారం కంప్లెయింట్ లేని వాహనాలకు ఫాస్టాగ్ సేవలను నిలిపివేయరు. ఆ వాహనదారులు కేవైవీ ప్రొసీజర్ చాలా ఈజీగా పూర్తి చేసేందుకు అవకాశం ఇచ్చారు. మరి కొత్త రూల్స్‌లో ఎలాంటి మార్పులు చేశారు అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఎన్‌హెచ్ఏఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. కేవైవీ ప్రొసీజర్ పూర్తి చేసేందుకు ఇకపై కార్లు, జీపులు లేదా వ్యాన్ల సైడ్ ఫోటోలు అవసరం లేదు. ఫాస్టాగ్, నంబర్ ప్లేట్ కనిపించేలా ముందు నుంచి తీసిన ఫోటోలు మాత్రమే అప్లోడ్ చేస్తే సరిపోతుంది. దీంతో పాటుగా మరో విధంగా రిలీఫ్ కల్పించింది. వాహన్ వెబ్‌సైట్లో వాహనం నంబర్, ఛాసిస్ నంబర్ లేదా మొబైల్ నంబర్ ఎంటర్ చేయాగానే ఇకపై వాహన్ వెబ్‌సైట్ నుంచి ఆటోమేటిక్‌గా



వెహికల్ ఆర్‌సీ వివరాలు కనిపిస్తాయి. అలాగే ఒక వేళ ఒకే మొబైల్ నంబర్‌పై రెండు లేదా అంతకంటే ఎక్కువ వాహనాలు రిజిస్టర్ అయి ఉంటే యూజర్లు ఏ వాహనానికి కేవైవీ పూర్తి చేయాలో ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చారు. మరోవైపు.. కేవైవీ పాలసీకి ముందు జారీ చేసిన ఫాస్టాగ్ దుర్వినియోగం లేదా వదులుగా ఉన్న ట్యాగ్‌లకు సంబంధించిన ఫిర్యాదులు అందకపోతే అవి యాక్టివ్‌గా కొనసాగుతాయి. అదనంగా, వినియోగదారులు తమ కేవైవీని పూర్తి చేయడానికి జారీ చేసిన బ్యాంకుల నుంచి ఎస్ఎంఎస్ రిమైండర్‌లను అందుకుంటారు. కేవైసీ ప్రాసెస్ పూర్తి చేసేందుకు ఇష్యూ చేసిన బ్యాంకులు ప్రత్యేక చొరవ తీసుకుని కస్టమర్లకు సమాచారం అందించాలి. డాక్యుమెంట్లు అప్లోడ్ చేయడం ద్వారా కేవైవీ ప్రొసీజర్ పూర్తి చేసేందుకు సాయం చేయాలి. ఇష్యూ చేసిన బ్యాంక్ నుంచి కేవైసీ సంబంధిత సమస్యలు ఉంటే వాహనదారులు నేరుగా నేషనల్ హైవే హెల్ప్‌లైన్ నంబర్ 1033కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం నో యువర్ వెహికల్ అనేది ఫాస్టాగ్ యూజర్లు తమ ఫాస్టాగ్‌కు సంబంధించిన నిర్దేశిత ఫోటోలను అప్లోడ్ చేయాల్సిన రెగ్యులేటరీ అవసరాలు. సరైన వాహనానికి, సరైన నంబర్ వేహికల్‌కే ఫాస్టాగ్ జారీ చేశారని నిర్ధారించేందుకు ఈ కొత్త కేవైవీ ప్రాసెస్ అందుబాటులోకి తెచ్చారు. విండ్ షీల్డ్‌పై ఫాస్టాగ్ అంటించారా లేదా అనేది సైతం దీని ద్వారా తెలిసిపోనుంది. ఒకసారి నో యువర్ వెహికల్ పూర్తి చేస్తే మూడేళ్ల వరకు వాలిడ్ లో ఉంటుంది. మూడేళ్ల తర్వాత రీ-కేవైవీ పూర్తి చేయాల్సి ఉంటుంది.

# పునరాగమనంపై నజర్.. సెంచరీలతో రెచ్చిపోతున్న నాయర్..!

ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్ రంజీ ట్రోఫీలో సెంచరీలతో చెలరేగిపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో గోవా జట్టుపై శతకం(174 నాటౌట్)తో రెచ్చిపోయిన నాయర్ ఇప్పుడు కేరళపైనా బ్యాట్ ఝులిపించాడు. మొదటి రోజున ఆరంభంలోనే కష్టాల్లో పడిన కర్నాటకను సెంచరీతో ఆదుకున్నాడీ సొగసరి బ్యాటర్. వరుసగా రెండో శతకంతో రెచ్చిపోయిన నాయర్ భారత టెస్టు జట్టులో మళ్లీ చోటు ఆశిస్తున్నాడు. తనలాంటి బ్యాటర్‌ను ఒక్క సిరీస్‌కే పరిమితం చేయడం తగదని సెలెక్టర్లను ప్రశ్నిస్తున్న అతడు.. తన రంజీ ఫామ్‌ను లెక్కలోకి తీసుకోవాలని కోరుతున్నాడు. క్రికెట్ నాకో అవకాశం ఇవ్వు అని సెలెక్టర్లను ఆకర్షించిన నాయర్ ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోయాడు. ఒకేఒక అర్ధశతకం మినహా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు అతడు. ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 205 రన్స్ చేశాడంతే. దాంతో.. నాయర్‌పై వేటు వేశారు సెలెక్టర్లు. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు అతడి స్థానంలో సాయి సుదర్శన్‌కు అవకాశమిచ్చారు. కోచ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు ఉండడంతో.. సుదర్శన్‌కు ఢోకా లేనట్టే. ఈ పరిస్థితుల్లో తానకు మరొక ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్న నాయర్ రంజీలో శతకాలతో పునరాగమనంపై ఆశలు పెట్టుకున్నాడు. త్వరలో జరుగబోయే దక్షిణాఫ్రికా సిరీస్‌కు తీసుకుంటారా? లేదా? అని సెలెక్టర్లకు సవాల్





విసురుతున్నాడీ డాషింగ్ బ్యాటర్.
13 పరుగులకే
గ్రూప్ బీలోని కర్నాటక టాస్ గెలిచి బ్యా టింగ్ ఎంచుకుంది.

శుభారంభంతో కేరళ బౌలర్లను ఒత్తిడికి గురిచేయాలనుకున్న ఓపెనర్ల వ్యూహం ఫలించలేదు. కేవీ అనీశ్(8), మయాంక్ అగర్వాల్(5)లు 13 పరుగులకే డగౌట్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్(142 నాటౌట్) క్రీజులో పాతుకుపోయాడు. ఆపద్బాంధవుడి పాత్ర పోషించిన అతడు క్రిష్ణన్ శ్రీజిత్(65), రవిచంద్రన్ స్మరన్(88 నాటౌట్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. దాంతో.. మొదటి రోజు ఆట ముగిసే సరికి కర్నాటక 319-3తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. వడోదరాలో వర్షం కారణంగా బెంగాల్, బరోడా జట్లమధ్య తొలిరోజు మ్యాచ్ సాధ్యం కాలేదు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యశస్వీ జైస్వాల్ హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతావారు చేతులెత్తేశారు. దాంతో.. ముంబై 254కే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ కోల్పోకుండా 10 రన్స్ చేసిన రాజస్థాన్ ఇంకా 244 పరుగులు వెనకబడి ఉంది. అభిషేక్ రెడ్డి(76), శ్రీకర్ భరత్(93)లు అర్ధ శతకాలు బాదడంతో ఆట ముగిసే సరికి 3 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది ఆంధ్ర.

### రేపే ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్.. ప్రదర్శన ఇవ్వనున్న సింగర్ సునిధి చౌహాన్..!

ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం టైటిల్ మ్యాచ్ జరుగనున్నది. తొలిసారిగా విజేతగా నిలువాలని రెండుజట్లు ఉత్సాహంతో ఉన్నాయి. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన మహిళ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు.. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం సిద్ధమైంది. ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయని సునిధి చౌహాన్ అలరించనున్నది. తన పాటలతో ప్రేక్షకులతో పాటు క్రికెటర్లను సైతం సునిధిని అలరిస్తారని ఐసీసీ ప్రకటించింది. అదే సమయంలో స్టేడియం అద్భుతమైన లేజర్ షో అలరించనున్నది. 350 మందితో ప్రదర్శనతో పాటు డ్రోన్ ప్రదర్శన అలరించనున్నది. ఇదిలా ఉండగా రెండుదేశాల మధ్య జరిగిన 34 వన్డేలు జరగ్గా.. 20 విజయాలతో పైచేయి సాధించింది. ప్రపంచ కప్‌లో గట్టిపోటీ ఉండనున్నది. ఆరు వన్డే




ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో భారత్ మూడు విజయాలు సాధించింది. కానీ, దక్షిణాఫ్రికా గత మూడు మ్యాచ్‌ల్లో భారత్‌ను ఓడించింది. 2017 తర్వాత ఈ గ్లోబల్ ఈవెంట్‌లో భారత్ ఓడిపోని ఏకైక జట్టు దక్షిణాఫ్రికా. ప్రపంచ కప్ చరిత్రలో ఆస్ట్రేలియా (ఎనిమిది), న్యూజిలాండ్ (ఐదు) మాత్రమే ఇంతకు ముందు కంటే ఎక్కువ సార్లు వరుస మ్యాచుల్లో భారత్‌ను ఓడించాయి. కాబట్టి భారత జట్టు ఫైనల్‌లో దక్షిణాఫ్రికా చేతిలో వరుసగా మూడు సార్లు ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

## స్పోర్ట్స్

# భారత్ ఆశలన్నీ రిషబ్ పంత్ పైనే..



బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా సౌతాఫ్రికా-ఎ, భారత్-ఎ మధ్య జరుగుతున్న తొలి అనాధికారిక టెస్టు రసవత్తరంగా మారింది. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు పోరాడుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ టీమ్ 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. చివరి రోజు ఆటలో భారత్ విజయానికి ఇంకా 156 పరుగులు కావాలి. క్రీజులో కెప్టెన్ రిషబ్ పంత్(64), ఆయూష్ బదోని(0) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్‌లో పంత్ నిరాశపరిచినప్పటికీ (17 పరుగులు).. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన నాక్ ఆడుతున్నాడు. భారత్ ఆశలన్నీ పంత్ పైనే ఉన్నాయి. పంత్‌తో పాటు బదోని కూడా రాణించాల్సిన అవసరముంది. వీరిద్దరూ ఔటైతే తర్వాత చెప్పుకోదగ్గ బ్యాటర్లు ఎవరూ లేరు. 30/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా-ఎ టీమ్.. అదనంగా 169 పరుగులు చేసి ఆలౌటైంది. ఆఫ్ స్పిన్నర్ తనుశ్ కొటియాన్ (%ఝుఅబంస్త్ర ఖశేఝుఅ%) మరోసారి నాలుగు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా.. అన్షుల్ కాంబోజ్ మూడు, గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో లెసెగో సెనోక్వానే (37), జుబేర్ హంజా (37) రాణించారు.



# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ..

## స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్ కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.



## 'పెద్ది'లో జాన్వీ కపూర్ పాత్ర ఇలా

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్.. తెలుగులో చేస్తున్న రెండో సినిమా 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా నటిస్తుండగా.. షూటింగ్ జోరుగా సాగుతోంది. ఈ నెలలో తొలి పాట రిలీజ్ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఎలాంటి ప్రకటన లేకుండా జాన్వీ కపూర్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చిన్న హింట్ ఇచ్చారు. 'దేవర'లో ఎన్టీఆర్ సరసన పల్లెటూరి అమ్మాయిలా చేసిన జాన్వీ కపూర్.. 'పెద్ది'లోనూ దాదాపు అలాంటి రోల్ లోనే కనిపించనుంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్‌తో క్లారిటీ వచ్చేసింది. అచ్చియమ్మ అనేది జాన్వీ పాత్ర పేరు. చూస్తుంటే ఈమెది మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. కొన్నిరోజులు ఆగితే ఈ విషయమై క్లారిటీ రావొచ్చు. 'పెద్ది' మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా కాగా.. 'మీర్జాపూర్' ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమన్ సంగీతమందిస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడు. వచ్చే మార్చి 27న మూవీని థియేటర్లలోకి తీసుకొస్తామని ప్రకటించారు. కానీ షూటింగ్స్‌లో కాస్త ఆలస్యమవుతోందనే టాక్ వినిపిస్తుంది. మరి అనుకున్న తేదీకి వస్తారా లేదంటే వాయిదా పడొచ్చా అనేది తెలియాల్సి ఉంది.

## అల్లు ఫ్యామిలీ వేడుకలో మెగా కుటుంబం సందడి




మెగా ఫ్యామిలీలో మరో శుభవార్త! యంగ్ హీరో అల్లు శిరీష్ పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యారు. తన ప్రేయసి, బిజినెస్ ఫ్యామిలీకి చెందిన నయనిక రెడ్డితో ఆయన నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31) హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య అల్లు శిరీష్–నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను శిరీష్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఈ వేడుకలో మెగా ఫ్యామిలీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి డెనిమ్ జాకెట్, జీన్స్‌తో సూపర్ లుక్‌లో ఉండగా.. రామ్ చరణ్–ఉపాసన, వరుణ్ తేజ్–లావణ్య త్రిపాఠి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.

# దేవరతో లాభాలు..

## 'ఓజీ' ఎందుకు కొనలేదంటే..: నిర్మాత




టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... దేవర సినిమా భారీగా లాభాలు అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న నటిస్తున్న కొత్త సినిమా గర్ల్‌ఫ్రెండ్‌కు ఆయన నిర్మాతగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో బేబీ సినిమాకు సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇప్పటి వరకు సుమారు 100కు పైగా సినిమాలను ధీరజ్ డిస్ట్రిబ్యూట్ చేశారు. తాను ఎక్కువగా క్రిష్ణా, గుంటూరు, సీడెడ్‌లలో చాలా సినిమాలను డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగారు. ప్రముఖ నిర్మాత నాగవంశీతో తనకు ఎక్కువ అనుబంధం ఉన్నట్లు ధీరజ్ పేర్కొన్నారు. వంశీతో ఉన్న పరిచయం వల్ల దేవర సినిమాను క్రిష్ణా, అనంతపురం జిల్లాలలో డిస్టిబ్యూటర్‌గా విడుదల చేశానన్నారు. అయితే, తాను అనుకున్న లాభం కంటే ఎక్కువగానే వచ్చినట్లు ఆయన ఇలా తెలిపారు. 'దేవర సినిమా చాలామందికి డబ్బులు మిగిల్చింది. అయితే, ఒకరిద్దరు నష్టపోయి ఉండొచ్చు కూడా.. వారికి ఏదోరూపంలో వంశీ న్యాయం చేస్తారు. నాగవంశీ సినిమాలు తీసుకున్నవారు ఎవరూ నష్టపోరు. ఒకవేళ ఎవరైనా నష్టపోతే వారిన తప్పకుండా ఆదుకుంటారు. ఇండస్ట్రీలో ఈ విధంగా డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆదుకునే ఏకైక నిర్మాత నాగవంశీ మాత్రమే.. కానీ, వార్2 సినిమాతో మాతో పాటు ఆయన కూడా భారీగా నష్టపోయారు. వార్2 మూవీ బాలీవుడ్ వాళ్లది కాబట్టి నష్టపోయిన వారికి ఆయన కూడా ఏం చేయలేకపోయారు. అయినప్పటికీ ఏదో రూపంలో న్యాయం చేస్తారు.' అని ధీరజ్ అన్నారు. ఏపీలో ఓజీ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయాలని తాను అనుకున్నట్లు ధీరజ్ ఇలా చెప్పారు. క్రిష్ణా జిల్లాలో ఓజీ డిస్ట్రిబ్యూట్ కోసం ఏకంగా రూ. 12 కోట్లు అడిగడంతో రిస్క్ చేయడం ఎందుకని వదిలేసినట్లు ఇలా తెలిపారు. 'ఓజీ సినిమాకు మంచి మార్కెట్ ఉంది. కానీ, అంతకు మించి ఎక్కువ డీల్స్ జరిగాయి. ఓజీ మేకర్స్ చెప్పిన మొత్తానికి కొంటే నష్టం తప్పదని వదిలేశాను. మొదటిరోజు భారీ కలెక్షన్స్ వచ్చినప్పటికీ లాంగ్ రన్‌లో రూ. 5 కోట్లకు పైగా కలెక్షన్స్ రావచ్చని ఒక అంచనా ఉంది. కానీ, ఓజీ కోసం రూ. 12 కోట్లు అడగడంతో వద్దని వదిలేశాను. అని ధీరజ్ చెప్పారు. అయితే, బాక్సాఫీస్ లెక్కల ప్రకారం క్రిష్ణా జిల్లాలో ఓజీ రూ. 8 కోట్లు రాబట్టిందని సమాచారం.



# రవితేజ మాస్ జాతరలో ఆ ఇద్దరు కమెడియన్లు మిస్..

## రన్‌టైం ఎంత ట్రిమ్ చేశారంటే..?

టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటించిన మాస్ జాతర థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా నటించాడు. అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మొదట ఈ చిత్రంలో కమెడియన్స్ సత్య, గెటప్ శ్రీను నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రమోషనల్ పోస్టర్ల ద్వారా తెలియజేశారు. అయితే ఫైనల్ కట్ వచ్చే సరికి మాత్రం వారి సన్నివేశాలు మిస్సయ్యాయి. ముందుగా మేకర్స్ 160 నిమిషాల రన్‌టైం ప్లాన్ చేశారట. అయితే ఆ తర్వాత ఈ నిడివిని 144 నిమిషాలకు ట్రిమ్ చేశారు. రవితేజ ఎంటర్‌టైనింగ్ స్టైల్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సత్యలాంటి పర్‌ఫెక్ట్ కామిక్ స్టైల్ ఉన్న కమెడియన్ సన్నివేశాలుంటే సినిమాకు మరింత ప్లస్ అయ్యేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకీ మేకర్స్ ఫైనల్ కట్‌లో సత్య, గెటప్ శీను సీన్లు ఎందుకు ట్రిమ్ చేశారనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కించారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.